క్లుప్తంగా

తనిఖీలు ముమ్మరం చేయాలి

● ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్



సమీక్షిస్తున్న ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, ఏఎస్పీ

ఒంగోలు సబర్బన్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేయాలని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)అధికారులను జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో సెబ్ అధికారులతో సోమవారం సమీక్షించారు. ప్రతి ఒక్క అధికారి ఎంసీసీ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సెబ్ పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులపై పూర్తి స్థాయిలో సమాచారం రాబట్టారు. పెండింగ్ కేసుల దర్యాప్తులో పురోగతి, నిందితుల అరెస్ట్‌లపై ఆరా తీశారు. ఆయా కేసులపై సెబ్ అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. జిల్లాలో నాటు సారా, గంజాయి, అక్రమ మద్యం నిల్వలను గుర్తించి ఆకస్మికంగా దాడులు నిర్వహించి సీజ్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎన్‌డీపీఎల్, డీపీఎల్ లిక్కర్ జిల్లాలోకి అక్రమంగా రాకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభపెట్టే నగదు, బంగారం, వెండి, అక్రమ మద్యం, ఇతర వస్తువులను తనిఖీల్లో పట్టుకుని ఫ్లయింగ్ సర్వైలెన్స్ టీంకు తెలియజేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కే నాగేశ్వరరావు, సెబ్ ఒంగోలు ఈఎస్ రవికుమార్, మార్కాపురం ఏఈఎస్ డీఎస్ దుర్గాప్రసాద్, సీఐ వంశీధర్, సెబ్ సీఐలు పాల్గొన్నారు.

యువ ఓటర్లకు అవగాహన కార్యక్రమం



ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న జేసీ గోపాలకృష్ణ

సంతనూతలపాడు (చీమకుర్తి): ప్రకాశం జిల్లా స్వీప్ టీం ఆధ్వర్యంలో సోమవారం యువ ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో జేసీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ అధ్యక్షతన యువ ఓటర్లకు అవగాహన కల్పించారు. నూరు శాతం ఓటింగ్ పార్టిసిపేషన్, ఎథికల్ ఓటింగ్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల నృత్యాలు, పాటలు, నాటిక ప్రదర్శనల ద్వారా ఓటు హక్కు విలువ తెలియజేస్తూ నిర్వహించిన సందేశాత్మక కార్యక్రమాలు అందరినీ ఆలోచింపజేశాయి. కాలేజీ డైరెక్టర్ శ్రీ భాస్కర్ పాటిల్, సంతనూతలపాడు ఎంపీడీఓ శ్రీహరి, జిల్లా నోడల్ అధికారులు బి.రవి, జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

17 మంది వలంటీర్లు రాజీనామా

చీమకుర్తి రూరల్: మండలంలోని దేవరపాలెం గ్రామ సచివాలయం పరిధిలో దేవరపాలెం, ఓబచెత్తపాలెం, బక్కిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన 17 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో రాఘవేంద్రరావుకు అందజేశారు. గత నాలుగేళ్లుగా రాజకీయ పక్షపాతం లేకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించామని, ప్రస్తుతం తమపై ప్రతిపక్షాల కుట్రలను నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.

సచివాలయంలో చోరీ

మద్దిపాడు: మండలంలోని రాచవారిపాలెం గ్రామ సచివాలయంలో చోరీ జరిగింది. సచివాలయంలోని కార్యదర్శి గది తలుపులు పగలగొట్టి ఆ గదిలోని బీరువాను కూడా పగలగొట్టడానికి ప్రయత్నించారు. తలుపులు రాకపోవడంతో పక్కనే ఉన్న ప్రింటర్‌ను, జేఎల్ఎం పనిచేయడానికి తెచ్చుకున్న డ్రిల్లింగ్ మిషన్‌ను దొంగతనం చేశారు. వాటి విలువ సుమారు రూ.20 వేలు ఉంటాయని గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దొంగతనం ఆదివారం రాత్రి జరిగి ఉంటుందని, తాము సోమవారం సచివాలయానికి వెళ్లగా తాళాలు పగలగొట్టి ఉన్నాయని ఫిర్యాదులో తెలిపారు. ఆ మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

925 పొగాకు బేళ్ల విక్రయం

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట పరిధిలో గల ఒంగోలు ఒకటో పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో చీమకుర్తికి సంబంధించిన 925 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వాటిలో 757 బేళ్లను విక్రయించారు. వివిధ కారణాలతో 168 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.235, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర 228.58 లభించింది. వేలంలో 23 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి రవికాంత్ పర్యవేక్షించారు.

వైఎస్సార్ సీపీ కంచుకోట.. మామిడిపాలెం

- తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
- ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- మామిడిపాలెంలో 50 మంది టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రణీత్‌రెడ్డి



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు అర్బన్: నగరంలోని మామిడిపాలెం ప్రాంతం వైఎస్సార్ సీపీకి కంచుకోటని, ఎన్నికల కౌంటింగ్ సమయంలో మామిడిపాలెం పోలింగ్ బూత్‌ల నుంచి మెజార్టీ ఎక్కువగా వస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ మామిడిపాలెం నాయకుడు ఐదుపోగుల శిఖామణి ఆధ్వర్యంలో 50 మంది టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు ఆయన తనయుడు, యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒంగోలు నగరానికి రూ.339 కోట్లతో తాగునీటి ఇబ్బందులు తొలగిస్తానని తెలిపారు. దాంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం జగన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చారన్నారు. ఈసారి కూడా చేసేవే చెప్తామన్నారు. చంద్రబాబు మాత్రం అమలు చేయలేని పథకాలను ప్రజలకు హామీలుగా ఇచ్చి మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వలంటీర్ల ద్వారా పింఛన్లతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికే అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అటువంటి వలంటీర్ వ్యవస్థను చంద్రబాబు తన అనుయాయులతో కోర్టులో కేసులు వేయించి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి పనిచేయనివ్వకుండా చేసి అవ్వాతాతలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. చంద్రబాబు వస్తే ఎలా ఉంటుందో ముందే ప్రజలకు ఆయనే చూపించారన్నారు. చేయూత, ఆసరా డబ్బు పది రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు చేరుతుందన్నారు. నగరంలో ఇళ్ల పట్టాలిస్తుంటే టీడీపీ నాయకులు కోర్టుకు వెళ్లి పేదలకు స్థలాలు రాకుండా అడ్డుపడ్డారన్నారు. అయినా.. సీఎం జగన్ రూ.230 కోట్లు వెచ్చించి భూములు కొనుగోలు చేసి మరీ పేదలకు ఇళ్ల స్థలాలిచ్చారని తెలిపారు. దీనిపై కూడా టీడీపీ దుష్ప్రచారాలు చేస్తోందని ఎమ్మెల్యే బాలినేని మండిపడ్డారు. బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు టీడీపీలో జెండా మోసేందుకు కూడా ఎవరూ లేరన్నారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో ఐదుపోగుల అజయ్‌బాబు, రాజేంద్రకుమార్, అంకరాజు, కూచిపూడి సునీల్, కిరణ్, మరో 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, 30వ డివిజన్ కార్పొరేటర్ చంద్రకళ, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బడుగు ఇందిర, ఇతర నాయకులు మరియమ్మ, సువర్ణ, బొమ్మినేని మురళి, అచ్చిరాము, డివిజన్ అధ్యక్షుడు మురళి, మీరావలి, పసుమర్తి గోపి, పురిని ప్రభావతి, స్వరూప్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వన్స్ మోర్ జగనన్న

- ముప్పవారిపాలెం, మర్రిపాలెంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున
- వైఎస్సార్ సీపీ శ్రేణుల బ్రహ్మరథం



సంతనూతలపాడులో దైవ సేవకుల సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్: వన్స్ మోర్ జగనన్న, వన్స్ మోర్ నాగార్జున అన్న అంటూ చీమకుర్తి మండలం గోనుగుంట సచివాలయం పరిధిలోని ముప్పవారిపాలెం, మర్రిపాలెం గ్రామాల ప్రజలు వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జునకు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు మన నాగార్జున అన్న కార్యక్రమంలో భాగంగా మంత్రి మేరుగు నాగార్జున సోమవారం ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముప్పవారిపాలెం గ్రామంలోని ప్రజలు వన్స్‌మోర్ జగనన్న అంటూ మంత్రి మేరుగు నాగార్జునకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి గడపను మంత్రి సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉండి ఇచ్చిన మాట తప్పిన చంద్రబాబు ప్రభుత్వాలకు మధ్య ఎన్నికలు జరగబోతున్నాయని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందిన ప్రతిఒక్కరూ సీఎం జగన్ చేసిన మంచిని, చంద్రబాబు చేసిన మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. మనందరి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత మనపై ఉందన్నారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి కోసం జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసే బాధ్యత మనపై ఉందని వివరించారు. అందుకోసం సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ బొడ్డు కోటేశ్వరరావు, ఎంపీటీసీ తన్నీరు నాగిందిరా, తన్నీరు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రావి లక్ష్మయ్య, జేష్ఠ శ్రీనివాసరావు, దాసరి లక్ష్మీనారాయణ, శ్రీధర్ల శేషు, కుంచాల రాంబాబు, గజ్జ నరసింహ, సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దైవసేవకులతో మంత్రి మేరుగు నాగార్జున ఆత్మీయ సమ్మేళనం...

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడు నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సమ్మేళన సభకు మంత్రి మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సోమవారం సంతనూతలపాడులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టేట్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ యలమంచిలి రవి మాట్లాడుతూ మంత్రి నాగార్జున గొప్ప వ్యక్తిత్వం గురించి వివరించారు. సమస్యల పరిష్కారంపై ఆయనకున్న చిత్తశుద్ధి గురించి సమావేశానికి హాజరైన దైవ సేవకులకు వివరించారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ తాను ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనను గుర్తించి వేమూరు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. స్వల్ప మెజార్టీతో ఓటమి పాలవగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పిస్తూ కేబినెట్ ర్యాంక్ ఇచ్చారని తెలిపారు. వైఎస్సార్ మరణానంతరం ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కష్టకాలంలో ఆయన వెంటే నడిచినందుకు మళ్లీ వేమూరు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించి విజయం సాధించిన తనకు మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పాస్టర్లకు గౌరవ వేతనం రూ.5 వేలు ఇస్తూ సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తన నియోజకవర్గంలోని పాస్టర్లకు ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి తెలియజేయవచ్చని తెలిపారు. నియోజకవర్గంలో తన గెలుపునకు కృషి చేయాలని, దైవ సేవకుల ప్రార్థనలు తనకెంతో అవసరమని అన్నారు. మంత్రి వెంట చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, పాటిబండ్ల గంగయ్య, ఓబుల్‌రెడ్డి మాస్టర్, మైనం అమర్నాథ్ ఉండగా, కార్యక్రమంలో పాస్టర్ల అసోసియేషన్ సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అడుగడుగునా అపూర్వ ఆదరణ



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న బాలినేని శచీదేవి

- ఒంగోలు సుజాతనగర్‌లో బాలినేని శచీదేవి, శ్రీకావ్య ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం

ఒంగోలు: స్థానిక సుజాతనగర్‌లో అడుగడుగునా అపూర్వ ఆదరణ లభించింది. సోమవారం రాత్రి ఒంగోలు 37వ డివిజన్‌లో మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, కోడలు శ్రీకావ్య హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులిచ్చి గుమ్మడి కాయతో దిష్టి తీసి స్వాగతం పలికారు. డివిజన్‌లోని సమస్యల గురించి శచీదేవి, శ్రీకావ్య అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..? అంటూ ప్రశ్నించారు. వలంటీర్లు స్వయంగా ఇంటికి వచ్చి మరీ పథకాలు అందేలా చేస్తున్నారని ప్రజలు తెలిపారు. తాము ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో ఉంటున్నామని, తమకు నేడు ఇంటి పట్టా రావడం ఆనందంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. సుజాతనగర్ 8వ లైను నుంచి గత ప్రభుత్వంలో చుక్కల భూములుగా చూపించారని, వాసన్న పట్టుబట్టి చుక్కల భూముల నుంచి విముక్తి కల్పించి తమకు సంపూర్ణ హక్కులు లభించేలా చేయడం ఆనందంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తుందని, 37వ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని శచీదేవి, శ్రీకావ్య హామీ ఇచ్చారు. అందరూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. మరో వైపు డిజిటల్ స్క్రీన్‌పై ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నిర్వహించిన ప్రదర్శన ప్రజలను ఆలోచింపజేసింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 37వ డివిజన్ అధ్యక్షుడు గునుపాటి వెంకారెడ్డి, ఇన్‌చార్జి గోలి తిరుపతి రావు, కార్పొరేటర్ గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షులు తమ్మినేని మాధవి, సువర్ణ, చక్రి, వీరారెడ్డి, అనీల్, సతీష్, ఆర్.వెంకట్రావు, వెంకట్‌రెడ్డి, సతీష్, గుంజి సురేష్, కె.కోటి, పొటికలపూడి రాము, ప్రసన్న, రమణారెడ్డి, అబ్దుల్లా, ఎంపీటీసీ నర్సారెడ్డి, ప్రభాకరరెడ్డి, హనుమంతరావు, కిషోర్, కోటి, నారాయణరెడ్డి, మోహన్, శివారెడ్డి, రామాంజి, షాలిం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జరిగిన మేలు చూసి ఓటేయండి

● మంత్రి మేరుగు నాగార్జున కుమారుడు చందన్



ఇనమనమెళ్లూరులో వైఎస్సార్ సీపీ కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న మేరుగు చందన్

మద్దిపాడు: జగనన్న ప్రభుత్వంలో మీకు జరిగిన మేలు చూసి ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున కుమారుడు చందన్ ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం మండలంలోని ఇనమనమెళ్లూరు ఎంపీసీ నగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు గురించి వివరించారు. మళ్లీ సంక్షేమ రాజ్యాన్ని తెచ్చుకుందామని తెలుపుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో మేరుగు నాగార్జునను ఎమ్మెల్యేగా, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, ఎంపీటీసీలు పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, గ్రామ సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, గ్రామ నాయకులు గద్దె జాలయ్య, పైనం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..


పేద విద్యార్థులకు 30 శాతం ఉచిత విద్య

● ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి



ఒంగోలు: పేద, మెరిట్ విద్యార్థులకు 30 శాతం ఉచిత సీట్లు కేటాయిస్తున్నట్లు ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ వై.సత్యన్నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కోర్సులు, సరికొత్త విద్యావిధానాలతో సాగిపోతున్న తమ కాలేజీ.. యూనివర్శిటీ స్థాయిలో 11 సార్లు ఉత్తమ కళాశాల అవార్డులు కైవసం చేసుకుందన్నారు. జిల్లాలో రెసిడెన్షియల్ విద్యావిధానానికి శ్రీకారం చుట్టి ఈ ఏడాది నుంచి పేద, మెరిట్ విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంగమూరు రోడ్డు ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో అన్ని గ్రూపుల్లో కలిసి 802 సీట్లు ఉన్నాయని, తాము ప్రవేశపెట్టిన 30 శాతం ఉచిత విద్యలో 240 సీట్లను 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు కేటాయించాలని నిర్ణయించామని వెల్లడించారు. లాయర్‌పేటలోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో 700 సీట్లు ఉన్నాయని, వాటిలో 210 సీట్లు ఉచిత విద్యకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పేద, మెరిట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



ముప్పవారిపాలెంలో వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్: మండలంలోని ముప్పవారిపాలెం, మర్రిపాలెం గ్రామాల్లో మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో టీడీపీ నుంచి పలు కుటుంబాలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ముప్పవారిపాలెం కుంచాల సుబ్బారావు, తన్నీరు శ్రీను, తన్నీరు వెంకట్రావు, కుంచాల పున్నారావు, కుంచాల ఏడుకొండలు, కుంచాల శేషారావు, కుంచాల శ్రీను, కుంచాల కోటేశ్వరరావు, తన్నీరు పవన్‌కుమార్, అప్పనబోయిన జ్యోతి, గోపి కుటుంబాలు, మర్రిపాలెంలో ఎస్‌కే కాశీం, ఎస్‌కే రసూల్, తదితర ఐదు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారందరికీ వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి మంత్రి నాగార్జున ఆహ్వానించారు.

మాతాశిశు వైద్యశాలలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ



పండ్లు, బ్రెడ్లు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

ఒంగోలు మెట్రో: వాసవీ క్లబ్ ఒంగోలు రీజియన్ చైర్మన్ టంగుటూరి రంగస్వామి అవేర్నెస్ విజిట్ సందర్భంగా వాసవీ క్లబ్ ఒంగోలు ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక బాపూజీ గో సంఘంలో గోపూజ చేశారు. అనంతరం స్థానిక మాతాశిశు వైద్యశాలలో 50 మంది పిల్లలకు, వారి తల్లులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజియన్ చైర్మన్ రంగస్వామిని సన్మానించి బహుమతి అందజేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
NKRM జూనియర్ కాలేజ్ బ్రాంచ్
కర్నూలు రోడ్డు, ఒంగోలు. ఫోన్ : 73762 85560

సవరణ

తేది.27.03.2024 న సాక్షి దినపత్రికలో ప్రచురించిన ఋణగ్రహీత : కుంచల వెంకటేశ్వర్లు, తండ్రి. అంజయ్య గారి బంగారు వేలం నోటీసు తేది.09.04.2024 కు బదులుగా తేది.10.04.2024 అని చదువుకోగలరు. మిగిలిన వివరములలో ఎటువంటి మార్పు లేదు.
తేది : 08.04.2024 సం/- అధీకృత అధికారి
స్థలం : ఒంగోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా









